# విశ్వాసము యొక్క వివరణ

1. బైబిల్ గ్రంధము పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడినదని మేము విశ్వాసిస్తున్నాము. అది ఎవ్వరు తప్పుపట్టలేని ఏకైక గ్రంధమని, ప్రతి విశ్వాసవిషయములోను మన నడవడి విషయములో అధికారికమైన దేవుని వాక్యమని మేము విశ్వాసిస్తున్నాము.

ద్వితియోపదేశకాండము 4:2, కీర్తనలు 19:7-9, సామెతలు 30:5,6., 1 కొరంథీ 2:13, గలతీ 1:8,9., 2 తిమోతీ 3:15-17., 2 పేతురు 1:20,21., ప్రకటన 22:18,19.

2. దేవుడు ఒక్కడే అని, తండ్రి, కుమార మరియు పరిశుద్ధాత్మ అను త్రియేక దేవుడు శాశ్వతుడై ఉన్నాడని మేము విశ్వాసిస్తున్నాము.

ఆదికాండము 1:1-3., యెషయా 44:6-8., మత్తయి 28:19,20., మార్కు 12:29., యోహాను 1:1-4., అపొ 5:3,4., 2 కొరంథీ 13:14.

3. తండ్రియైన దేవుడు నిత్యుడని, వ్యక్తిగతంగా ఆత్మయై యున్నాడని, పరిశుద్ధతలోను, జ్ఞానములోనూ, శక్తిలోనూ, ప్రేమలోనూ పరిపూర్ణుడని మేము విశ్వాసిస్తున్నాము. ప్రతి వ్యక్తి యొక్క జీవిత వ్యవహారాలలో దేవుడు వారిపై దయతో శ్రద్ధవహిస్తాడని, ప్రార్ధనలను ఆలకించి జవాబు దయజేయువాడని, యేసు క్రీస్తు నామములో తన యొద్దకు వచ్చువారిని వారి పాపముల నుండి మరియు మరణము నుండి రక్షించువాడని మేము విశ్వసిస్తున్నాము.

ఆదికాండము 21:33., నిర్గమ 33:14., 2 సమూయేలు 24:14., యెషయా 40:28., యిర్మీయా 31:3., 32:17., యోహాను 4:24., రోమా 5:8., 11:33-34., ఎఫెసీ 1:19., 1 యోహాను 5:14-15., ప్రకటన 4:8.

4. కుమారుడైన దేవుని, రక్షకుడైన యేసుక్రీస్తుని, అద్వితీయ దేవుని కుమారుని, ఆయన యొక్క దైవత్వములోనూ, ఆయన పరిశుద్ధమైన జననములోను ఆయన యొక్క పాపరహితమైన జీవితమును, ఆయన చేసిన అద్భుత కార్యములను, ఆయన రక్తము ద్వారా మన పాపముల నిమిత్తము ప్రాయశ్చితార్ధముగా మరణము పొందుటకు, పునరుత్థానుడై మృతులలో నుండి లేచినవాడని, పరలోకమునకు ఆరోహనుడే, దేవుని కుడిపార్శ్వమున ఉన్నాడని, తన ప్రజల పక్షమున నిరంతరము విజ్ఞాపన చేయుచున్నాడని, ఆయన ప్రభావముతోను మహిమతోను తిరిగిరానైయున్నాడని మేము విశ్వసిస్తున్నాము.

మత్తయి24:30., మార్కు 8:38., లూకా 1:34-35., 24:27., యోహాను 1:1,2, 14, 18., 3:16., రోమా 3:23-26., 8:34., 1 కొరంథీ15:3,4., హెబ్రీ 4:15.

5. పరిశుద్ధాత్మడైన దేవుడు సహాయకుడై మరియు ఆదరణకర్తయై ప్రతి దినము ఆయన నడిపించువాడని మరియు సత్యమును బయలుపరచునని, పాపమును ఒప్పింపజేయుటకు, నీతి న్యాయములు కలవాడని, రక్షణ పొందు తరుణంలో ఆత్మ మనలో నివసించువాడని, దేవుని చిత్తానుసారమైన జీవితాలు జీవించుటకు విశ్వాసులను ఆత్మ బలపరచునని మేము విశ్వసిస్తున్నాము.

యోహాను 3:5-8., 14:16,17., 16:13,14., అపొ 1:8., 1 కొరంథీ12:13., ఎఫెసి 4:30-32., 5:18.

6. ప్రతి మనుష్యుడు పాపములో పుట్టినవాడని, దేవునికి దూరస్థుడైనందున రక్షణ పొందుట అవసరమని మేము విశ్వసిస్తున్నాము. పాపక్షమాపణ ద్వారా యేసుక్రీస్తును ప్రభువుగాను, రక్షకునిగాను అంగీకరించుట మరియు పరిశుద్ధాత్మ ద్వారా తిరిగి జన్మించుట ఖచ్చితముగా అవసరమై యున్నది.

యోహాను 3:5-8., 5:24., అపొ 2:21., ఎఫెసీ 1:6-7., 2:8-9., తీతు 3:5., 1 పేతురు1:23.

7. మేము, రక్షించబడిన వారికి మరియు నశించుచున్న వారికి పునరుత్థానము కలదని విశ్వసిస్తున్నాము. నిత్యజీవపు పునరుత్థానము రక్షించబడిన వారికిని, నిత్యనాశనమను పునరుత్థానము నశించుచున్న వారి కొరకును ఉన్నవని మేము విశ్వసిస్తున్నాము.

లూకా 16:19-26., 2 కొరంథీ 5:8., ఫిలిపీ 1:23., 2 థెస్సలొని 1:7-9., ప్రకటన 20:11:15.,

8. మన ప్రభువైన యేసుక్రీస్తులో విశ్వాసుల ఆధ్యాత్మిక ఐక్యతను మేము విశ్వసిస్తున్నాము.

అపొ 2:42-47., రోమా 15:5-6., 1 కొరంథీ 12:12-13., ఎఫెసీ 4:3-6.